ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. . జాతీయ గౌరవ అవమానాల నిరోధక (సవరణ) 2026 బిల్లు ఈరోజు లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.
2. బస్తర్ పాండమ్ వంటి కార్యక్రమాలు యువతను సంస్కృతి , సాంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వం దిశగా ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యార్థుల నిరసనల సమయంలో జంతర్ మంతర్ వద్ద మోహరించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ మందుగుండు సామగ్రి లాగ్‌ను భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రాన్ని ఆదేశించింది.
4. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో నీరజ్ చోప్రాతో పాటు మరో ఇద్దరు భారత అథ్లెట్లు జావెలిన్ త్రో ఫైనల్‌కు అర్హత సాధించారు.

## PREZ-BASTAR DELEGATION

ఛత్తీస్‌గఢ్‌లోని 'బస్తర్ పాండమ్ 2026' విజేతలు, పరగణా మాంఝీలు , బస్తర్ చలాకీ ప్రతినిధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతల బృందం ఈరోజు రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... బస్తర్ పాండమ్ వంటి కార్యక్రమాలు యువతను తమ సంస్కృతి , సాంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వం దిశగా ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యాటకాన్ని ప్రోత్సహించి ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని

పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా , ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ పాల్గొన్నారు.

NSD

**PM--MP-MEET**

అరుణాచల్ ప్రదేశ్ , నాగాలాండ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పార్లమెంట్ భవనంలో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన ఆయన, రెండు రాష్ట్రాల్లో ప్రస్తుత వరద పరిస్థితులపై ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. ఇటువంటి సవాళ్లను ఎదుర్కోవడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. మరోవైపు, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజూ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తూ... బాధితులకు తక్షణ సహాయం , పునరావాస చర్యలు అందించేలా ప్రధాని మోడీ , మార్గదర్శకాలను జారీ చేశారని తెలిపారు.

NSD

**SC:**

నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యార్థుల నిరసనల సమయంలో జంతర్ మంతర్ వద్ద మోహరించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ మందుగుండు సామగ్రి లాగ్‌ను భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రాన్ని ఆదేశించింది. జనసమూహాన్ని అదుపు చేయడానికి మెటాలిక్ పెల్లెట్ గన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం, పిటిషన్‌లో చేసిన ఒక అభ్యర్థనను ప్రశ్నించింది. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ జారీ చేసిన అడ్వైజరీని ప్రస్తావిస్తూ , పోలీసులు అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే పెల్లెట్ గన్లను ఉపయోగించడానికి అనుమతి ఉందని కోర్టు పేర్కొంది.

NSD

**FUR. REV LS - NATIONAL HONOUR BILL**

జాతీయ గీతం 'జనగణమన'తో సమానంగా 'వందేమాతరం' గేయానికి కూడా శాసనబద్ధమైన చట్టపరమైన రక్షణ కల్పించేందుకు ప్రతిపాదించిన బిల్లుపై లోక్‌సభలో చర్చ జరిగింది. జాతీయ గౌరవ అవమానాల నిరోధక (సవరణ) బిల్లు, 2026 ను లోక్‌సభ ఈరోజు ఆమోదించడంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఈ బిల్లును రాజ్యసభ నిన్ననే ఆమోదించింది. 1971 నాటి జాతీయ గౌరవ అవమానాల నిరోధక చట్టాన్ని మరింత సవరించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ చట్ట నిబంధనలను ఉల్లంఘించే నేరాలకు మూడేళ్ల వరకు జైలు శిక్ష , జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది.

**BYTE - NITYANAND RAI**

అంతకుముందు చర్చలో పాల్గొన్న DMK ఎంపీ కె. కనిమొళి ఈ బిల్లును వ్యతిరేకిస్తూ... ఇది దేశ ప్రజల మధ్య విభజన తెస్తుందని ఆరోపించారు. కాగా బిజెపి ఎంపీ సంబిత్ పాత్రా బిల్లుకు మద్దతు తెలుపుతూ... గత ఏడాది నవంబర్ నుండి వందేమాతరం గేయం 150 ఏళ్ల సందర్భంగా ఏడాది పొడవునా జాతీయ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు.

NSD

**RS - EXAM BILL**

పబ్లిక్ పరీక్షలలో అక్రమాల నిరోధక సవరణ బిల్లు , 2026 ను రాజ్యసభ పరిశీలన , ఆమోదం కోసం చేపట్టింది. ఈ బిల్లు నిన్ననే లోక్‌సభ ఆమోదం పొందింది. ఈరోజు భోజన విరామం అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చించేందుకు ఏడు గంటల సమయం కేటాయించినట్లు చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ చట్టంలో దోషులకు 10 ఏళ్ల వరకు జైలు శిక్ష , 10 కోట్ల రూపాయల వరకు జరిమానా , ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలు ఉన్నాయి. కేసులను వేగంగా విచారించడానికి 'ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ' ఏర్పాటు

చేయాలని తెలిపారు. మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... విద్యార్థులు , యువత సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రభుత్వానికి ఉన్న అత్యున్నత కట్టుబాటుకు ఈ బిల్లు ప్రతీక అని తెలిపారు.

**BYTE ... JITENDRA SINGH**

NSD

**RAJNATH SINGH**

"మొట్టమొదటి త్రివిధ దళాల మహిళా ప్రపంచ నౌకాయానం **'సముద్ర ప్రదక్షిణ '**ను విజయవంతంగా పూర్తి చేసిన తొమ్మిది మంది మహిళా అధికారులను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సన్మానించారు." ఈ అధికారులు 'ఇండియన్ ఆర్మీ సెయిలింగ్ వెసెల్ త్రివేణి ' నౌకపై 314 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత తిరిగి వచ్చారు. న్యూఢిల్లీలో ఆ అధికారులతో ముచ్చటించిన సింగ్, నాలుగు మహాసముద్రాల గుండా దాదాపు 25 వేల 500 నాటికల్ మైళ్ల దూరాన్ని పూర్తి చేసినందుకు ఆ బృందాన్ని అభినందించారు. ఈ నౌకాయానాన్ని 'నారీ శక్తి' - త్రివిధ దళాల సమన్వయానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా అభివర్ణించారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్, రక్షణ మంత్రి

NSD

**LS-GOPI-LPG**

దేశంలోని గృహాలకు సరసమైన ధరలకే ఎల్.పి.జి లభ్యమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పెట్రోలియం సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి తెలిపారు.ఈ నెల 1వ తేదీ నాటికి దేశంలో 10.58 కోట్ల ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కనెక్షన్లతో సహా మొత్తం 33.13 కోట్ల గృహ వినియోగ ఎల్.పి.జి ( LPG) కనెక్షన్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్ ధర 942 రూపాయలుగా ఉండగా, ప్రతి సిలిండర్‌పై 500 రూపాయలకు పైగా సబ్సిడీ అందుతోందని తెలిపారు.

NSD

**SANJAY SETH SIDM:**

రక్షణ రంగంతో ప్రస్తుతం దాదాపు 17 వేల MSMEలు అనుసంధానమై ఉన్నాయని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ ఈరోజు తెలిపారు. భారత వైమానిక దళం , సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ ( SIDM) సంయుక్తంగా నిర్వహించిన స్వదేశీకరణ అంశంపై 'సంకల్ప్' వర్క్ షాప్ అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. 'సంకల్ప్' అంటే స్వయం సమృద్ధి , ఆత్మనిర్భర్ భారత్ , స్వదేశీ అభివృద్ధి ,జ్ఞాన ఆధారిత భాగస్వామ్యం అని వివరించారు.

NSD

**COMMONWEALTH GAMES**

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో నీరజ్ చోప్రా జావలిన్ త్రో ఫైనల్స్ కు అర్హత సాధించారు. జావలిన్ త్రోయర్లు రోహిత్ యాదవ్ , యశ్వీర్ సింగ్‌లు కూడా ఫైనల్స్ లోకి ప్రవేశించారు. అంతకుముందు, పారా అథ్లెటిక్స్ లో భారతదేశం సరికొత్త చరిత్ర సృష్టించింది. నిన్న రాత్రి జరిగిన పురుషుల 100 మీటర్ల T47 ఫైనల్‌లో దిలీప్ మహాదు గావిత్ స్వర్ణ పతకాన్ని, మహమ్మద్ బాసిల్ రజత పతకాన్ని గెలుచుకున్నారు.

**NSD**

**BY ELECTIONS:**

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. బీహార్‌లోని బంకీపూర్, గుజరాత్‌లోని మంజల్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని దతియా నియోజకవర్గాల్లో ఓటింగ్ ప్రక్రియ జరుగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి బీహార్‌లోని బంకీపూర్ నియోజకవర్గంలో దాదాపు 34 శాతం ఓటింగ్ నమోదైంది.

NSD

**LS-MOHOL-CRASH**

అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక దర్యాప్తు నివేదికను 2025 జులై 12న, మధ్యంతర నివేదికను 2026 జూన్ 12న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రచురించిందని, ఇవి సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తెలిపారు. ఈరోజు లోక్‌సభలో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై దర్యాప్తు పురోగతిలో ఉందని పేర్కొన్నారు.

NSD

**FACT CHECK - SITHARAMAN**

సులభతర ఆర్థిక ప్రయోజనాలు అందించే పెట్టుబడి పథకాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రోత్సహిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వీడియోను ప్రభుత్వం ఖండించింది. ఆ వీడియో నకిలీదని, దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సహాయంతో రూపొందించారని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (PIB) ఫ్యాక్ట్ చెక్ యూనిట్ వెల్లడించింది.

NSD

**SECRETARY-CII CONFERENCE**

దేశంలో సెమీకండక్టర్ తయారీని బలోపేతం చేయడానికి, స్వయంసమృద్ధి గల సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడానికి 1 లక్షా 27 వేల 500 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0'ను ప్రభుత్వం ఆమోదించినట్లు ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు.

NSD

**JOSHI - PATIL MEETING**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ ఈరోజు కర్ణాటక రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యుల

బృందంతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నీటి లభ్యత, సాగునీరు, తాగునీటి పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించారు.

NSD

**KERALA ANTI DRUG ARREST:**

కేరళ వ్యాప్తంగా అక్రమ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చర్యలను తీవ్రతరం చేసిన రాష్ట్ర పోలీసులు 'ఆపరేషన్ తుఫాన్' లో భాగంగా మరో 62 మందిని అరెస్టు చేసి, 58 కొత్త కేసులను నమోదు చేశారు.

NSD

**SANJIO EP-I 30-07-2026**

## PREZ-BASTAR DELEGATION

A delegation from Bastar Mandal of Chhattisgarh comprising winners of Bastar Pandum 2026, Pargana Manjhi and Chalaki of Bastar and Padma awardees, called on President Droupadi Murmu today at Rashtrapati Bhavan Cultural Centre. The President felicitated the members of the delegation and interacted with them. Union Minister for Home Affairs and Cooperation, Amit Shah, and Chief Minister of Chhattisgarh, Vishnu Deo Sai were present on the occasion.

Speaking on the occasion, the President emphasized that events like Bastar Pandum have played an important role in reconnecting the youth with their traditions, customs, and cultural heritage. President Murmu highlighted that such events promote tourism and create employment opportunities. The President noted that the transformation in Bastar is a source of joy and pride for the entire nation. She expressed confidence that people of Chhattisgarh will scale new heights of development, peace and prosperity through their collective strength and determination. Further, President Murmu assured them that the government would stand by them in every situation.

**PRIYA/1533 HRS**

**SANJIO:NAVNEET EPP 30.07.2026**

**NEW EVE RS - EXAM BILL**

Rajya Sabha has taken up the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 for consideration and Passing. The Bill was already passed by the Lok Sabha yesterday. When the House reassembled post-lunch, Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh moved the bill. Chairman C P Radhakrishnan said that seven hours have been allocated for the discussion on the bill.

The legislation incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. To ensure the expeditious disposal of cases, the legislation mandates that every State Government and Union Territory Administration establish Special Fast Track Courts for the day-to-day trial. It further provides that investigations into offences must be completed within two months from the date the information is recorded at the police station. The trials must be concluded within three months from the filing of the chargesheet.

Moving the Bill in the House, Dr Jitendra Singh said that this Bill is a reaffirmation of the government's highest commitment to safeguard the welfare of the students and youth of this country. He said, under the new legislation, the investigation must be completed within two months and trial within three months after filing the charge sheet. Dr Singh said, the paper leaks are a serious issue and several incidents were reported from various parts of the country in different State governments and the previous governments at the centre. Dr Singh reiterated the Modi government's resolve of zero tolerance towards malpractices and paper leaks of public examinations. Dr Singh said, Prime Minister Narendra Modi lost no time in bringing this bill reflecting the government's commitment that nobody will be allowed to jeopardise future of the students.

**(BYTE - JITENDRA SINGH)**

Initiating the discussion, Leader of the Opposition Malikarjun Kharge said the government has made only cosmetic changes in the new bill and the proposed amendments will not be effective to curb malpractices in the public examinations. He said, though the Congress supports the proposed

bill but it lacks very stringent provisions to ensure transparent and paper-leak-free examinations. Mr Kharge said that the government took this step only after students raised concerns about the paper leak, irregularities in examinations, and institutional failures.

**(BYTE - MALIKARJUN KHARGE)**

Participating in the discussion, Brij Lal of BJP said that the government has proposed amendment to the 2024 Act to make very stringent provisions to curb unfair means and malpractices in public examinations. He said the intention of the Narendra Modi government is very clear that provisions have been incorporated in the bill to establish fast track courts for speedy trials. He added that for investigation of cases, there is a provision of constituting Special Task Force.

**(BYTE- BRIJ LAL)**

**Tiruchi Siva of DMK demanded abolition of NEET Exam. He claimed that the amended legislation will not change the education system in the country.**

**Supporting the Bill, Sanjay Kumar Jha of JD(U) said the NDA government led by Prime Minister Narendra Modi has taken several landmark initiatives in terms of medical education.**

**Ram Gopal Yadav of Samajawadi Party said only increasing punishment will not prevent the crime from happening. He demanded abolition of NEET exam saying that states should be given the power to conduct entrance exams for medical education.**

**Supporting the legislation, Praful Patel of NCP said, everyone including the Government and opposition are serious about the future of the students and the youth. He also called for the correct guidance for the youth. He supported the democratic right to protest but raised questions on the kind of language used during the protests.**

**Sanjay Singh of AAP highlighted the backlog of cases in fast-track courts and the lack of facilities in education and schools.**

**Sagarika Ghose of TMC, M Thambidurai of AIADMK, Y V Subba Reddy of YSRCP, Santrupt Misra of BJD, Manoj Jha of RJD also participated in the discussion. The debate is underway.**

**<><>ANUPAM/DIPENDRA/ANAND/SUPARNA/1747**

**SANJIO:NAVNEET EPP 30.07.2026**

**FUR. REV LS - NATIONAL HONOUR BILL**

The Parliament has passed the Prevention of Insults to National Honour (Amendment) Bill, 2026 with the Lok Sabha approving it today. Rajya Sabha had passed the bill yesterday. Minister of State for Home Nityanand Rai moved the bill to further amend the Prevention of Insults to National Honour Act, 1971. The legislation seeks to give Vande Mataram the same statutory protection as the national anthem, Jana Gana Mana. These offences are punishable with imprisonment up to three years, a fine, or both.

Replying to the discussion on the Bill, Minister of State for Home Nityanand Rai said, the bill is not merely a legislative amendment but it represents India’s cultural heritage, national identity, and the ideals of the country’s freedom struggle. He said, in 1971, through the Prevention of Insults to National Honour Act, provisions were made to ensure respect for the National Anthem. The Minister said Vande Mataram is not just a song, but it is the voice of the nation’s soul. Mr Rai added the Vande Mataram song has been a source of inspiration for the country’s freedom fighters. He said, on 15th August 1947, Sardar Vallabhbhai Patel had asked Pandit Omkarnath Thakur to render the complete Vande Mataram on All India Radio at 6:30 in the morning, marking the beginning of the first Independence Day. The Minister said that through this bill, the ideals of unity, respect, and the immortal legacy of the nation’s freedom struggle will be further strengthened.

**(BYTE - NITYANAND RAI)**

Earlier, participating in the discussion, K Kanimozhi of DMK opposed the legislation, claiming that the Bill divides people across the country.

Supporting the Bill, Sambit Patra of BJP said, the legislation is very important. He said the central government is observing a year-long national commemoration for the 150th anniversary of the national song Vande Mataram from November last year. He said that through the bill, the Narendra Modi Government is giving legal protection to the National Song. **Mr Patra said Dr Rajendra Prasad had assured the Constituent Assembly that both 'Jana Gana Mana' and 'Vande Mataram' would be given equal respect. He alleged that Congress governments led by the Gandhi family have never given proper respect to Vande Mataram.**

**After passing the Bill, the Lok Sabha was adjourned till 11**

**AM tomorrow.**

**<><> DIPENDRA/ANUPAM/SUPARNA/1724**

**SANJIO:NAVNEET EPP 30.07.2026**
**LS-GOPI-LPG**

Minister of State for Petroleum and Natural Gas Suresh Gopi has said that as on 1st of this month, there are 33.13 crore domestic LPG consumers including 10.58 crore Pradhan Mantri Ujjwala Yojana (PMUY) connections in the country. All domestic LPG consumers receive LPG refills at regulated retail selling prices which are lower than market determined prices. Currently, domestic LPG refill prices of 942 rupees per cylinder carries an implicit subsidy of more than 500 rupees per cylinder.

The Minister also said that the Government have been ensuring availability of domestic LPG at affordable prices to households in the country for which Government have paid to the Oil Marketing Companies (OMCs) a compensation of 22 thousand crore rupees in FY 2022-23 and paying 30 thousand crore rupees during FY 2025-26 and FY 2026-27. Even after the payment of this compensation, accumulated under-recoveries of the PSU OMCs on domestic LPG were more than 51000 crores rupees as of 30th June 2026 itself.

**<<>>BISHAL/1723**

**SANJIO EP-I 30-07-2026**
**SECRETARY-CII CONFERENCE**

Secretary, Ministry of Electronics and Information Technology, S Krishnan, said that the Government has approved the India Semiconductor Mission (ISM) 2.0 with an outlay of 1 lakh 27 thousand 500 crore rupees to strengthen semiconductor manufacturing and build a self-reliant semiconductor ecosystem in the country. Speaking at the CII Conference on Advancing Atmanirbharta in Semiconductor Design and Manufacturing in New Delhi today, he said that this year marks a milestone for India's semiconductor industry, with three semiconductor units already commencing commercial production. The Secretary said ISM 2.0 will continue to support semiconductor fabrication units, advanced packaging, ATMP and OSAT facilities. Highlighting the key feature of ISM 2.0, Mr Krishnan said the scheme adopts a comprehensive ecosystem approach by promoting equipment, materials, specialty gases and chemicals, alongside

manufacturing, to strengthen India's semiconductor value chain.

**BYTE-S KRISHNAN (GNR MAIL)**

The Secretary said that developing a globally competitive semiconductor ecosystem will require sustained efforts and long-term commitment, adding that transformative change in the sector will take time. He reaffirmed the Government's policy commitment to supporting the industry and said the current initiatives provide a significant opportunity to strengthen India's position in the global semiconductor value chain.

**NITIKA/SAKLEN/1733**

**SANJIO:NAVNEET EPP 30.07.2026**
**LS-MOHOL-CRASH**

Minister of State for Civil Aviation Murlidhar Mohol has said that the preliminary investigation report into the Ahmedabad plane crash was published on 12 July 2025, and the interim statement was published on 12 June 2026 by Aircraft Accident Investigation Bureau (AAIB) and the same are available on AAIB website. In a written reply in Lok Sabha today Mr Mohol said that the investigation is under progress and all probable causes leading to the crash are being investigated. The Minister also said that the final investigation report will be published after completion of the investigation.The investigation is looking into all aspects to identify the root cause and contributing factors leading to the accident.

**<<>>BISHAL/1657**

**SANJIO DP-I 30-07-2026**
**JOSHI - PATIL MEETING**

Union Minister of Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi and Minister for Jal Shakti C R Patil today held a meeting along with a delegation of Members of Parliament from Karnataka to review the state's water, irrigation and drinking water situation. In a social media post, Mr Joshi said that this year, Karnataka has experienced severe rainfall shortages, resulting in significantly reduced inflows to reservoirs. During the meeting, the minister was apprised in detail of the acute scarcity of drinking water being faced and the resulting drought-like situation.

**<><>NITIKA/AMAN/1522**

Defence Minister Rajnath Singh today felicitated nine women officers of the three services who successfully completed the first-ever Tri-service all-women circumnavigation sailing expedition, Samudra Pradakshina. The officers returned after a 314-day voyage onboard the Indian Army Sailing Vessel Triveni. Interacting with the officers in New Delhi, Mr Singh congratulated the team for covering nearly 25 thousand 500 nautical miles across four oceans. He described the expedition as a shining example of Nari Shakti and Tri-service jointness.

**<><><>**

Neeraj Chopra has qualified for men's javelin finals in Commonwealth Games at Glasgow. Javelin throwers Rohit Yadav and Yashvir Singh have also entered finals.

Earlier, India scripted history in para athletics, securing a historic one-two finish in the men’s 100m T47 final as Dilip Mahadu Gavit won the gold and Mohammed Basil Morssinganakath claimed silver last night.